నవభూమి

జిల్లా అనుబంధం

03 అక్టోబర్,2024 గురువారం పేజీలు:7

www.epaper.navabhoomi.in

డిజిటల్ కార్డు సర్వేకు తక్షణమే బృందాలను

ఏర్పాటు చేయాలి

◆ జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్

JITESH V.PATIL

కొత్తగూడెం అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ పద్ధతిన అమలు చేయనున్న కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు సర్వేకై తక్షణమే బృందాలను ఏర్పాటు చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్ అన్నారు. బుధవారం జిల్లా లో డిజిటల్ కార్డు సర్వే అమలుపై జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, అదనపు కలెక్టర్లు డి వేణుగోపాల్, విద్యా చందన, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్రమోహన్ ఐఏఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కుటుంబం వివరాలు డిజిటల్ కార్డు సర్వేలో తప్పకుండా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సర్వేకు కావలసిన నోడల్ ఆఫీసర్లను, బృందాలను తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గానికి నోడల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందని, కుటుంబ సర్వే కు కావలసిన బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. కుటుంబ గుర్తింపు కోసమే ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా కుటుంబంలో ఎంత మంది ఉన్నారు వారి మధ్య ఉన్న సంబంధం నమోదు చేయాలని తెలిపారు. ఒక రాష్ట్రం ఒక కార్డు ద్వారా ప్రతి కుటుంబానికి రాష్ట్రంలో ఒక గుర్తింపు ఉంటుందనిఅన్నారు. కుటుంబంలోని ఎక్కువ వయసు కలిగిన మహిళలు కుటుంబ పెద్దగా ఉంటారని తెలిపారు. దానితోపాటు ఇతర కుటుంబ సభ్యులకు కూడా గుర్తింపు సంఖ్య ఉంటుందన్నారు. కుటుంబ వివరాలతో పాటు కొత్తగా కుటుంబంలో వచ్చిన వారు మరియు జన్మించిన పిల్లల వివరాలను పొందుపరచడంతో పాటు చనిపోయిన మరియు వివాహం చేసుకొని వెళ్లిన వారి వివరాలను తీసివేయాలి అని అన్నారు. దీనిలో భాగంగా కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ ఫోటో తీయాలి అని తెలిపారు.సర్వే బృందాలుతమ పరిధిలోని కుటుంబాల సంఖ్య ఆధారంగా రోజుకు ఎన్ని కుటుంబాల సర్వే పూర్తి చేయాలో ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. ఐదు రోజుల్లో కుటుంబ సర్వే పూర్తి చేయాలని అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులందరూ సర్వేలో భాగంగా ప్రతి కుటుంబ సభ్యుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.నియోజకవర్గ నోడల్ ఆఫీసర్లు:కొత్తగూడెం ఆర్డీవో మధు,భద్రాచలం ఆర్డీవో దామోదర్, పినపాక ట్రైబల్ వెల్ఫేర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రవీంద్రనాథ్,అశ్వరావుపేట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుమ, ఇల్లందు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య. అనంతరం జిల్లాలో బతుకమ్మ చీరల పంపిణీ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో కే.చంద్రశేఖర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కాశయ్య, సుమ, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పౌరసరఫరాల శాఖ అధికారులు రుక్మిణి, త్రినాథ్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

రేగళ్లలో 5న సిపిఐ ఎంఎల్

న్యూడెమోక్రసీ అనుబంధం

◆ అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్

పాల్వంచ అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: ఈ నెల ఐదున కొత్తగూడెం మండలం లోని రేగళ్ల లో నిర్వహించే అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బానోతు ఊక్లా, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు ఉప్పరబోయిన రామ్మూర్తి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక నటరాజ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ దేశానికి తిండి పెడుతున్న, రైతులు, తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రభుత్వ తీరు పై ధ్వజమెత్తారు. రైతు ఈ దేశానికి వెన్నుముకని, రైతే ఈ దేశానికి రారాజూ, అని పాలక ప్రభుత్వాలు ఎంతో గొప్పలు చెప్పినప్పటికీ, రైతులను ఆదుకోవడంలో పాలక ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు రైతులని, మోసం చేస్తూ, వారికి రావాల్సిన, అందాల్సిన, ఇవ్వాల్సిన, బెనిఫిట్స్ ఇవ్వడంలో ప్రభుత్వం నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని అన్నారు. గత ప్రభుత్వాల విధంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ప్రజల ముందట వాగ్దానం చేసి, అధికారం చేపట్టాక రైతులను మరోసారి మోసం చేసిందన్నారు. ముఖ్యంగా రైతులకి రుణమాఫీ రెండు లక్షల రూపాయలని ఏకకాలంలో రుణమాఫీ చేసి, కొత్త రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం చేస్తున్న రైతుకు భరోసాని ఇవ్వాల్సిన ప్రభుత్వాలు ఎలాంటి సహాయ, సహకారాలు అందించకుండా నిరాకరిస్తున్నయన్నారు. ప్రభుత్వాలు స్వామినాథన్ సిఫారసు ప్రకారం రైతు పండించిన పంట పై యాభై శాతం అదనంగా ఇచ్చి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. తరతరాలుగా సేద్యం చేస్తున్న పోడు భూముల పై ఆటవిక దాడులు ప్రభుత్వం వైపు నుంచి పదే పదే రైతుల మీద జరుగుతున్నాయని అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో15 లక్షల పోడు భూములను సాధించి పెట్టామని, అట్టి భూములకు పట్టా హక్కుల కోసం పాలక ప్రభుత్వాల పై అలుపెరగని పోరాటాలను, రైతు కూలీ సంఘం నిర్వహించిందని గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం వ్యవసాయక నల్ల చట్టాలను సైతం రైతాంగం విరోచితమైన ప్రతిఘటన పోరాటాల రూపంలో వెనకకు కొట్టి, మోడీ మెడలు వంచి సాధించుకున్న విజయాలు సైతం ఉన్నాయన్నారు. రైతు కూలి హక్కుల కోసం కాసి బోసి కొట్లాడుతున్న అఖిల భారత రైతుకూలీ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ రేగళ్ల లో ఈనెల 5వ తేదీన నిర్వహించటం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్య లో కదలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు ఉప్పరపోయిన రామ్మూర్తి, కందగట్ల సురేందర్, ప్రగతి శీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు మల్లురి సుగుణ, ఐఎఫ్ టీ యు జిల్లా నాయకులు వీరమల్ల మల్లయ్య, నాయకులు వెంకన్న, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత రైతు కూలీ సంఘం
AIKMS
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గం

సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

అశ్వాపురం అక్టోబర్ 2 నవభూమి: అశ్వాపురం మండలం అశ్వాపురం సిపిఐ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సిపిఐ పార్టీ మండల నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ 2, 1869న గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో గాంధీ జన్మించారని, దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించారని, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా అహింసాయుత నిరసనలకు నాయకత్వం వహించడం ద్వారా భారతదేశానికి స్వేచ్ఛను సాధించడంలో సహాయం చేశారని, అతని కృషి అసంఖ్యాక ఇతర స్వాతంత్ర్య సమరయోధుల కృషి వల్ల భారతదేశం 1947లో స్వాతంత్ర్యం పొందిందని, ప్రపంచవ్యాప్తంగా అనేకమందికి స్ఫూర్తినిచ్చిన అతని తత్వశాస్త్రం సత్యాగ్రహం (సత్యం మరియు అహింస)గా పిలువబడిందని, అటువంటి ఒక మహా నాయకుడు మహాత్మా గాంధీ ని స్మరించుకుంటూ వారికి నివాళులర్పిస్తూ ప్రజలందరికి గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు మేలపుర సురేందర్ రెడ్డి, రాయపూడి రాజేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ పినపాక నియోజకవర్గం కార్యదర్శి అక్కినపల్లి నాగేంద్రబాబు, సిపిఐ పార్టీ నాయకులు, రెడ్డిబోయిన వెంకన్న, జయంతి సత్యనారాయణ, జంపయ్య,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎర్రుపాలెం విద్యార్థిని ఎంపిక

ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 1: సెప్టెంబర్ 30 సోమవారం ఖమ్మంలో జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎర్రుపాలెం ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థిని గుంటి శైలజ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ మారబత్తుల నాగేశ్వర రావు తెలిపారు.రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నవంబర్ 6న యాదాద్రి జిల్లా భువనగిరిలో జరుగుతాయని ఆయన తెలిపారు.జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను,అదేవిధంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో ఆడేందుకు ఎంపికైన సందర్భంగా శైలజను ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, ఎర్రుపాలెం మండలానికి మంచి పేరు తేవాలని ఉపాధ్యాయులు అన్నారు.

ప్రకృతి ఆశ్రమం సామాజిక

సేవలకు కారా

- ◆ పలువురు వక్తల ఉద్ఘాటన
- ◆ ఆశ్రమంలో శాకాహార దినోత్సవం
- ◆ మన్ కి బాత్ దంపతులకు ఘనసన్మానం

కొత్తగూడెం అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: జయరాజు నేతృత్వంలో నడుస్తున్న ప్రకృతి ఆశ్రమం (సింగరేణి సాహితీ సాంస్కృతిక సమాఖ్య యోగాకేంద్రం) సామాజిక సేవలకు ఖరా?నాగా మారిందని పలువురు వక్తలు ఉద్గాటించారు. ఆశ్రమం ప్రోత్సాహం, మార్గదర్శకత్వం, రాష్ట్ర జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకునేందుకు దోహదపడుతుందన్నారు. ప్రపంచ శాకాహార దినోత్సవం పురస్కరించుకొని.. ప్రకృతి ఆశ్రమంలో జరిగిన కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొనిమాట్లాడారు. ఇటీవల దేశ ప్రధాని, 'మన్ కి బాత్' లో స్థానిక సింగరేణి కార్మికుడు మొక్కల రాజశేఖర్ పేరు చోటు చేసుకోవడం పై ఆయనని అందరూ అభినందించారు. వక్తలు శాఖాహార, దేశ ప్రధాని మోడీ మన్ కీ బాత్, సీనియర్ సిటిజన్స్ డే ప్రాముఖ్యతలను వివరించారు. ప్రకృతి ఆశ్రమం ద్వారా ప్రకృతి వైద్యం, మొక్కల పెంపకం, ఉచిత పంపకం, యోగా శిక్షణ, పర్యావరణ పరిరక్షణ, స్మశాన వాటికలలో మొక్కలు దత్తత తీసుకోవడం లాంటి సామాజిక, పర్యావరణ, సేవ కార్యక్రమాల తో పాటు, కరోనాకాలంలో వేలాది మంది ఆరోగ్యాలను కాపాడిన ఘనత ఆశ్రమానికి ఉందన్నారు. ఆశ్రమం కో-ఆర్డినేటర్ సుగుణారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మొక్కల రాజశేఖర్-కల్పన దంపతులను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఆశ్రమ సీనియర్ సిటిజన్స్ డాక్టర్ బత్తుల కృష్ణయ్య, పిల్లలమర్రివరప్రసాద్ (పిచ్చయ్య), గొర్రె మల్లయ్య లను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఆశ్రమం గౌరవాధ్యక్షులు డాక్టర్ బత్తుల కృష్ణయ్య పుట్టినరోజు వేడుకలను సైతం కేక్ కట్ చేసి, ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జె.బాలశౌరి, పీసీసీ సభ్యులు నాగ సీతారాములు, సింగరేణి లైసన్ ఆఫీసర్ కలవాల చంద్రశేఖర్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ చిన్నప్పయ్య, అబ్రహం, ఆశ్రమ అధ్యక్షులు కె.హెచ్. ప్రసాద్, బుద్ధిస్టు సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కొచ్చర్ల కమలారాని, మారపాక రమేష్, మల్లెల రామనాథం, మహమ్మద్ ముస్తఫా, షేక్ నబి సాహెబ్, లగడపాటి రమేష్, యంగ్ ఇండియా బాలు, షేక్ దస్తగిరి లు పాల్గొని మాట్లాడగా సన్మాన గ్రహీత మొక్కల రాజశేఖర్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా నాకు ఈ అరుదైన గౌరవం దక్కటానికి సహకరించిన వారందరికీ, ప్రత్యేకంగా ప్రకృతి ఆశ్రమానికి కృతజ్ఞతలు తెలిపారు. పర్యావరణ సేవా బాధ్యతతో మెలుగుతానన్నారు. రాజమణి, శోభారాణి, గడ్డం రాజశేఖర్, సాగర్, బిక్కులాల్, రాజేంద్రప్రసాద్, శంకర్, శాంతి కుమార్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ వెంకట్ వందన సమర్పణ చేశారు.

సత్యాగ్రహమే మహాత్ముని ఆయుధం

- ◆ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్

సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 2 : సత్యాగ్రహమే మహాత్ముని ఆయుధమని, శాంతి, అహింస మార్గాల్లోనే నడుచుకోవడమే మహాత్మాకి మనం అందించే ఘనమైన నివాళి అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకల నేపథ్యంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అహింస అనే ఆయుధంతో ఆంగ్లేయులను తరిమికొట్టిన సమరయోధుడు అన్నారు. యావత్ ప్రపంచానికి సత్యాగ్రహమే ఆయుధంగా అహింసా మార్గంలో పోరాడి స్ఫూర్తినిచ్చారన్నారు. కోట్లాదిమంది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్రం అందించి జాతిపిత అయ్యాడన్నారు. అనంతరం సత్తుపల్లి హిందూ శ్మశాన వాటికలో ఫారెస్టు,పోలీసులు అధికారులతో కలిసి మొక్కలు నాటారు. మున్సిపల్ కార్యాలయం దగ్గర ఉన్న మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ దోమ ఆనంద్ బాబు ,ఏసీపీ అని శెట్టి రఘు,సీఐ టి కిరణ్, మున్సిపల్ కమిషనర్ మందా రవిబాబు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ తోట సుజల రాణి గణేష్, కౌన్సిలర్లు మందపాటి పద్మజ్యోతి రవీందర్ రెడ్డి, కంటే నాగలక్ష్మి ధూళిపాల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదే చెన్నకేశవరావు, గోలి శ్రీనివాసరెడ్డి,మహమ్మద్ కమల్ పాషా, బత్తుల భరత్ కుమార్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

హెచ్‌డబ్ల్యుపిఎం కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీవో పాడియా కేశవరావు

అశ్వాపురం అక్టోబర్ 2 నవభూమి: అశ్వాపురం మండల కేంద్రంలోని గౌతమి నగర్ కాలనీలో బుధవారం మహాత్మా గాంధీ 155వ జయంతి ఉత్సవాలను హెచ్ డబ్ల్యు పి ఎం కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సొసైటీ అధ్యక్షులు పెదిరెడ్ల శ్రీనివాసరావు సభాధ్యక్షులుగా వ్యవహరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎన్ ఎఫ్ ఏ ఈ అధ్యక్షులు గడ్డ రమేష్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఏపీవో పాడియా కేశవరావు జ్యోతి ప్రజ్వలనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలువురు ఉద్యోగులు మహాత్మా గాంధీ భారతదేశ స్వాతంత్రోద్యమాన్ని నడిపిన విధానాన్ని స్వాతంత్రం సాధించిన తీరును వక్తలు కొనియాడరు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ చక్రవర్తి, కోశాధికారి వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, బి మోహన్ బాబు, రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, చిన్నగురవయ్య, రన్ను హుస్సేన్, జానకిరాములు పిట్టా రవి, రమణ తదితరులు పాల్గొన్నారు

శ్రీ గౌతమి స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

అశ్వారావుపేట రూరల్ అక్టోబర్ 2 నవభూమి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో గల శ్రీ గౌతమి స్కూల్ యాజమాన్యం ద్వారా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కె లక్ష్మి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ సెలవులకు ముందు రోజు స్కూల్ నందు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉంది అని పిల్లలు తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక, పిల్లలు ఎంతో చక్కగా రకరకాల పువ్వులతో అలంకారంగా పేర్చి, అందరూ ఎంతో ఉత్సాహంగా వేడుకలు పాల్గొన్నారు. బతుకమ్మ ఆడడం సమైక్యతకు చిహ్నం అనీ అన్నారు. అదేవిధంగా స్కూల్ కరస్పాండెంట్ చలపతిరావు మాట్లాడుతూ ఈ సాంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే శ్రీ గౌతమి స్కూల్లో ప్రతి సంవత్సరం ఘనంగా నీ బతుకమ్మ వేడుక నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమం అనంతరం బతుకమ్మ పేర్చిన విద్యార్థినీలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు కన్నారావు, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, కవిత, రాము, సుజాత, సునీత, శైలజ, కృష్ణవేణి, అహల్య, సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సేవలకు గుర్తింపు ఉచిత కోలాట శిక్షణ

సత్తుపల్లి, నవభూమి, అక్టోబర్ 2 : దశాబ్ద కాలంగా కోలాటం లో ఉచిత శిక్షణ ఇస్తూ తడికమల్ల నరేష్ ఆధ్యాత్మిక సేవలో మంచి గుర్తింపు పొందారని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పెనుబల్లి మండలం రామచంద్ర రావు బంజర్ గ్రామానికి చెందిన తడికమల్ల నరేష్ గత 10 సంవత్సరాలుగా కోలాటంలో ఉచిత శిక్షణ ఇస్తూ ప్రశంసలు పొందుతున్నారన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన నరేష్ కరెంట్ డిపార్టుమెంట్లో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారన్నారు. గణేష్ నవరాత్రులు, దసరా ఉత్సవాలు ఇతర సందర్భాల్లో విధులకు సెలవు పెట్టి సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు మండలాల్లో కోలాటం లో ఆసక్తి ఉన్నవారికి ఉచిత శిక్షణ ఇస్తున్నారన్నారు. విశ్వశాంతిలో విద్యార్థులకు శిక్షణ నరేష్ ఆధ్యాత్మిక సేవలను ప్రశంసిస్తూ. పాఠశ్శాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ..ఎదుటివారి ఆనందంలో సంతోషాన్ని పంచుకోవడం తనకు అలవాటన్నారు. బాలల లో ఆధ్యాత్మిక అంశాలపై అవగాహన ఉన్నప్పుడే క్రమశిక్షణ అలవడుతుందన్నారు. సత్ప్రవర్తన కలిగిన పౌరులుగా సమాజానికి ఉపయోగపడతారన్నారు.

సుందర్‌ను సత్కరిస్తున్న దృశ్యం

నాడు ప్రాథమిక విద్యార్థిగా - నేడు ప్రధానోపాధ్యాయుడుగా సుందర్

గార్ల, నవభూమి, అక్టోబర్ 2: నాడు ప్రాథమిక విద్యార్థిగా విద్యాభ్యాసం ప్రారంభించిన పాఠశాలలోనే నేడు అదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడుగా పదోన్నతి పొంది గార్ల మండలంలోని ఉపాధ్యాయులు, ఇతరులకు మాచర్ల సుందర్ కుమార్ ఆదర్శం నిలిచారు. గార్ల లోనే పుట్టి పెరిగిన సుందర్ కుమార్ ప్రాథమిక విద్యను గార్ల పూర్తి చేసి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోని ఏపి ఆర్ ఎస్ సర్వేల్ చౌటుప్పల్ లో సెకండ్రీ విద్యా పూర్తి చేశారు. డిగ్రీ, బిఇడి ని ఇతర ప్రాంతాల్లో పూర్తి చేశారు. అనంతరం ఫిజిక్స్ అసిస్టెంట్ గా 24 సంవత్సరాలు గార్ల, గోపాల పురం, పెద్ద కిష్టాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల కౌన్సిలింగ్ లో తాను ప్రాథమిక విద్యాభ్యాసం చేసిన పాఠశాల రూపాంతరం చెందగా బదిలీ అయ్యారు. ఒక వైపు ఉపాధ్యాయుడు గా విధులు నిర్వహిస్తునే మరో వైపు జన విజ్ఞాన వేదిక మండల కమిటీ అధ్యక్షుడుగా నియమితులై సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా మన్ననలు పొందారు. ప్రధానోపాధ్యాయుడిగా నిమతులైన సుందర్ కుమార్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం బుధవారం ఘనంగా సత్కరించింది చాలు.

అఖిల పక్ష నాయకులు.. కక్షపూరిత చర్యలు మానుకోండి

నేను ఆక్రమించినటువంటి భూమి ఏమీ లేదు..

అపనిందల పాలు చేస్తే పరువు నష్టం దావా వేస్తా.

మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్

తిరుమలాయపాలెం నవభూమి అక్టోబర్ 2 తనపై గత కొద్ది రోజులుగా వస్తున్న భూకబ్జా ఆరోపణలపై మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ తాజాగా స్పందించారు. భూకబ్జాలతో తనకు ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు తాను భూకబ్జాకు పాల్పడినట్లు వస్తున్న ఆరోపణలు అవాస్తవమని ప్రభుత్వం కేటాయించిన ఎకరం భూమిలో మాత్రమే సేద్యం చేసుకుంటున్నానని కావాలని అఖిలపక్షం నాయకులు ప్రభుత్వ భూమి 9.1ఎకరాల భూమిని ఆక్రమించానని నాపై కావాలని బురద జల్లుతున్నారని తిరుమలాయపాలెం గ్రామంలోని అతని వ్యవసాయ భూమిలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూమిలో నాటి ప్రభుత్వం ఉన్న సంభాని చంద్రశేఖర్ 2005 - 2006సంవత్సరంలో మాకు అసైన్మెంట్ పట్టా ఒక్క ఎకరం ఇచ్చారు ఆనాడు కేటాయించిన భూమిలో భాగంగా ఒక ఎకరం వ్యవసాయం సేద్యం చేసుకుంటున్నానని ఆయన అన్నారు. నాకు కేటాయించిన భూమి కంటే(పార్ట్ 1...లో 0:26 గుంటల భూమి,పార్ట్ 2 లో 0:14గుంటల భూమి మొత్తం 1:00)ఎక్కువ ఉన్నట్లైతే ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలని, మిగిలిన 9.1ఎకరాలతో నాకు ఎటువంటి సంబంధం లేదని కొప్పుల అశోక్ మీడియా ద్వారా ప్రభుత్వానికి తెలియ చేశారు .గతంలోని రాజకీయ విభేదాలను మనసులో పెట్టుకొని మంత్రి పొంగులేటి అనుచరుడు కొప్పుల అశోక్ ప్రభుత్వ భూమి ఆక్రమించాడని కక్షపూరితంగా నిందలు వేస్తున్నారన్నారు. అఖిలపక్ష నాయకులమని చెప్పుకునే చాలామంది మందిపై భూకబ్జా ఆరోపణలు ఉన్నాయి కావాలని నా పరువుకు భంగం కలిగిస్తున్నారని కోర్టుకు వెళ్లి పరువు నష్టం దావ వేస్తానని ఆయన అన్నారు. దమ్ముంటే అఖిల పక్ష నాయకులు తిరుమలాయపాలెం గ్రామంలో ఆక్రమించబడిన భూములు వెలికి తీయాలని ఆయన అన్నారు.



తెలంగాణ ప్రభుత్వము

(02)

జిల్లా : ఖమ్మం డివిజన్ : ఖమ్మం

మండలం : తిరుమలాయపాలెం గ్రామం : తిరుమలాయపాలెం (యం

వ్యవసాయ భూమి వివరములు తేది : 19-04-2018

క్ర.సం.	సర్వే నెం./ సబ్ డివిజన్	విస్తీర్ణము	భూమి పొందిన పద్ధతి	రిమార్కులు	తహశీల్దార్
	254/ఆ	1.0000	అనువంశికము	అస్సైండ్ భూమి	Krishn
2	255/ఇ	1.0000	కొనుగోలు	పట్టా	Krishn
పూర్తి విస్తీర్ణము		2.0000			



INDEX:

SY.NO	EXT	NAME OF THE ENJOYER
254/P1	0.26	KOPPULA ASHOK
254/P2	0.14	KOPPULA ASHOK
254/P3	0.07	KOPPULA ASHOK(ENCROCHEMENT)

గాంధీజీ ఆశయాలే మనందరికీ స్ఫూర్తి

రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల

పాల్వంచ అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహానుభావుడు గాంధీజీ ఆశయాలే భారతీయులందరికి స్ఫూర్తిదాయక మని డీసీఎంఎస్ చైర్మన్, మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. జాతి పిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక మార్కెట్ లోని గాంధీ విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మార్కెట్ లో సద్భావనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గాంధీజీ సత్యం, అహింస, సామరస్య విధానాలు, స్వాతంత్ర్యం సముపార్జించడంలో ప్రజలందరికి మార్గదర్శకంగా నిలిచారన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన ఉద్యమం నేటి సమాజంలో స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. గాంధీజీ ఆశయాలకనుగుణంగా ప్రతి ఒక్కరూ మంచి మార్గంలో పయనించాలని అన్నారు.లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి నివాళులు భారతదేశ రెండవ ప్రధానిగా పాలన చేసిన లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పాల్వంచ శాస్త్రి రోడ్ లోని లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ ప్రజలకోసం అయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకి రెడ్డి, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా ఐఎన్టి యు సి అధ్యక్షులు ఎస్ఏ జలీల్, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, వర్తక సంఘం అధ్యక్షులు పెండ్యాల కృష్ణమూర్తి, కాంగ్రెస్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కాల్వ భాస్కర్, ఎసవీఆర్కే ఆచార్యులు, కనగాల నారాయణ, జమ్ముల సీతారాంరెడ్డి, బత్తుల వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, నల్లమల్ల సత్యం, కందుకూరి రాము, అడ్వకెట్ శివారెడ్డి, కాపర్తి వెంకటాచారి, దొప్పలపూడి సురేష్, పాబోలు నాగేశ్వరరావు, పి నరహరి, చాంద్ పాషా, చింతా నాగరాజు, కాపా శ్రీను, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, పైడిపల్లి మహేష్, వజ్జల రాము, ఉండేటి శాంతి వర్ధన్, వాసుమల్ల సుందర్ రావు, శనగా రాంచందర్ రావు, మస్నా శ్రీనివాస్, భట్టు వీరు, యమ్మన మల్లికార్జున్, మాలోత్ కోటి నాయక్, ఓలపల్లి రాంబాబు, తిరుమల రమేష్, బాషా, కిలారు నాగమల్లేశ్వరరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు - క్విజ్ పోటీలు నిర్వహణ

అశ్వారావుపేట టౌన్ అక్టోబర్ 2 నవభూమి: అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్సులో గాంధీజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధపాఠశాలల విద్యార్థులకు గాంధీ జీవితం,వ్యక్తిత్వం పై క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పి. హరిత గాంధీచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ గాంధీజీవితం ఎంతో ఆదర్శనీయమని, అహింసాయుత మార్గంలో సత్యంతో ఎదుటివారిని మార్చవచ్చని ఆచరించి చూపినమహాత్ముడని, మనకు స్వేచ్ఛాయుత జీవితాన్ని ప్రసాదించుటకు తన నాయకత్వంలో జాతీయోద్యమాన్ని నడిపారని అన్నారు. క్విజ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందచేశారు. ప్రథమ బహుమతిని చిన్నంశెట్టి బజార్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతిని నెహ్రూనగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

జూలురుపాడు,అక్టోబర్02(నవభూమిప్రతినిధి) శాంతి,అహింస,సహాయని రాకరణ ఆయుధాలుగా బ్రిటీష్ పాలన కు చరమ గీతం పాడి స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించి జాతి పిత గా వినుతికెక్కిన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ 155 వ జయంతి సందర్భంగా బుధవారం మండల ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య ప్రముఖులు మహంకాళి కృష్ణ,చిట్లూరి మహేష్ బాబు,శీమకుర్తి కేశవ రావు,కంచర్ల రామారావు,పెండ్యాల సత్య నారాయణ, తొండేపు నవీన్,వందనపు సత్య నారాయణ,వేముల నాగేశ్వర రావు,కొదుమూరి మల్లికార్జున రావు,ప్రభుత్వ వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు - 507166
(జిల్లా) భద్రాద్రి కొత్తగూడెం

పాల్వంచలో ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ పండుగ ఉత్సవాలు

పాల్వంచ అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: తొమ్మిది రోజుల పాటు సాగే బతుకమ్మ (పూల పండుగ) పండుగ పాల్వంచ లో బుధవారం సాయంత్రం ఘనంగా ప్రారంభ మైంది. పట్టణం లోని వివిధ దేవాలయా లలో బతుకమ్మ పండుగను నిర్వహించారు. పట్టణం లోని వివిధ ప్రాంతాలకు చెందిన మహిళలు ఎంగిలి పూల బతుకమ్మలను వివిధ రకాల పూల తో అందంగా అలంకరించి, బతుకమ్మ పై భాగంలో అగర్ వత్తులు పెట్టుకొని, తమ తమ సమీపంలో ఉన్న దేవాలయాలకు బతుకమ్మ లను తల పై పెట్టుకొని వెలుతూ భారతీయ సాంస్కృతిని చాటారు. దేవాలయాలలో ఒకే దగ్గర బతుకమ్మలు పేర్చి, చుట్టూ తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్చాహంగా, ఉల్లాసంగా కేరింతలు కొడుతూ మహిళలు బతుకమ్మ ఆడిన తీరు వర్ణతీతం. పట్టణం లోని భజన మందిరం, కాలనీ లోని రాధాకృష్ణ ఆలయంతో పాటు మరికొన్ని ఆలయాల్లో బతుకమ్మలను ఘనంగా ఆడి, పాడారు. ఒకటేసి... పువ్వు వేసి చందమామ ఒక జాము అయే చందమామ... అంటూ మహిళలు బతుకమ్మల చుట్టూ తిరిగారు. ఏ ఆలయం చూసిన బతుకమ్మ ఆడే మహిళా మణులతో కళ కళ లాడుతూ కనిపించింది.

ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకు ప్రభుత్వాలు ప్రయత్నం చేస్తున్నాయి

ఆరుగ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

రైతు రుణమాఫీ,భరోసా విడుదల చేయాలి

బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

నిర్ణయం మీ చేతుల్లోనే వుంది

పాల్వంచ అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: దేశంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా సమస్యలను దృష్టి మళ్లించేందుకు ప్రత్యేక అంశాలను సృష్టిస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ విమర్శించారు. బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ గుడివాడ రామలక్ష్మణుల భవన్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం జమిలి ఎన్నికల నినాదంతో ప్రజలను గందరగోళానికి గురి చేస్తోందని, దేశ సంపదను కొల్లగొట్టి పెట్టుబడిదారీ, కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి ప్రాధాన్యత ఇస్తుందని విమర్శించారు. రాష్ట్రం లో రైతు రుణమాఫీ ఆగస్టు 15 నాటికి పూర్తి చేశామని చెప్పుకున్న ప్రభుత్వం, ఇంకా యాభై శాతం రైతులకు రుణమాఫీ కాలేదని విమర్శించారు. రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారని వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయకపోతే బీఎస్పీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసా కాలనీ కి చెందిన కాకటీ యూసఫ్ బీఎస్పీ చేరారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, భూక్యా సరోజ, శివ, మురళి తదితరులు పాల్గొన్నారు

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కోటి విత్తనాల నిక్షిప్తం

ఎర్రుపాలెం,నవభూమి, అక్టోబర్ 2: ప్రకృతిని ఆరాధించే దిశగా ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ కోఆర్డినేటర్ కొప్పు పరమేశ్వరరావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నిజ్జన ప్రదేశాల్లో బుధవారం వివిధ రకాల విత్తనాలతో నిండిన బాల్స్ ను నిక్షిప్తం చేశారు.పదివేల విత్తనాలు నిండిన 50 సీడ్ బాల్స్ ను ఎర్రుపాలెం లోని వివిధ పరిసరాలలో మండల వాసవి క్లబ్ సభ్యులతో కలిసి పరమేశ్వరరావు నిక్షిప్తం చేశారు.ఈ సందర్భంగా పరమేశ్వర రావు మాట్లాడుతూ ఈ విత్తన నిక్షేప్తం కార్యక్రమం ను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దేశం మొత్తం నిర్వహించి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ లో స్థానం సాధించినట్లు తెలిపారు. కోటి విత్తనాలతోపాటుగా గాంధీ జయంతి,వాసవి క్లబ్ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వాసవి క్లబ్ అధ్యక్షులు దూపకుంట్ల వెంకట అప్పారావు దొడ్డ అశోక్ తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

VASAVI CLUB

వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని

లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలు

◆ అడవిలో విత్తనాలు చల్లిన వాసవీయన్లు

పాల్వంచ అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలను వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహలను పూల మాలాలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్థానిక సీత రామాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్, ఆధ్వర్యంలో బలమైన, ఆరోగ్య మైన నల్ల మట్టి తో ఎరువు, పంచదార, కలిపి విత్తనములు పెట్టి ఐదు వేల బాల్స్ సీడ్స్ తయారుచేసి, వాటిలో కొన్ని భజన మందిరంలో, మరికొన్ని రామాలయంలో చల్లారు. మిగతా విత్తనాలు దమ్మపేటకు వెళ్లే అడవిలో చల్లారు. వృక్షజాలం అంతరించిపోతున్న ప్రస్తుత తరుణం లో అడవులలో నివసించే జంతువులకు, పశుపక్షాదులకు ఆహారం కరువు అవడం మూలాన, గ్రామాలకు పట్టణాలకు వలసలు వస్తున్నాయి, ఈ పరిణామాలను దృష్టిలో పెట్టుకొని దానిమ్మ, జామ, చింత, మర్రి, బత్తాయి, సీతాఫల, సపోటా గింజల తో తయారు చేసిన సీడ్స్ మట్టి బాల్స్ ని అడవిలో చల్లడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ జిల్లా నాయకులు చలవాది ప్రకాష్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం అన్ని గ్రామాలలో చేసినట్లయితే అడవులు ఇంకా విస్తీర్ణం చెంది పర్యావరణం సమతుల్యం అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు ఇలాంటి కార్యక్రమములో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గూడెపు శ్రీనివాస్, వనిత వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గుబ్బ దుర్గా, వనిత వాసవి క్లబ్ సెక్రటరీ పొన్నూరి శ్రీదేవి, ఆర్యవైశ్య మహాసభ మహిళా టౌన్ సెక్రటరీ వంకదార ఇందిరా, వాసవి వనిత క్లబ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవపల్లి శ్రీలక్ష్మి, వాసవి క్లబ్ జిల్లా నాయకులు కొప్పరపు వీరబాబు, రామాలయ భజన మందిరం సిబ్బంది శివ, శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

పెద్దమ్మగుడిలో నేటి నుండి ప్రారంభం కానున్న దేవి

శరన్నవరాత్రి మహోత్సవాలు

విలేఖరుల సమావేశంలో ఈఓ రజని కుమారి

పాల్వంచ అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: మండల పరిధి లోని కేశవపురం, జగన్నాదపురం గ్రామాల మధ్య వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి (పెద్దమ్మ తల్లి) ఆలయం లో దేవి శరన్నవ రాత్ర మహోత్సవాలు నేటి నుండి ఘనంగా ప్రారంభం కానున్నట్లు ఆలయ కార్యనిర్వానాధికారి ఎన్ రజని కుమారి తెలిపారు. ఆలయ ప్రాంగణం లోని తన ఛాంబర్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశం లో ఆమె మాట్లాడుతూ అమ్మవారి శరన్నవ రాత్ర మహోత్సవాలు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు వివరించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని సుందరంగా తీర్చి దిద్దినట్లు తెలిపారు. అంతే కాకుండా విద్యుత్ డిపాలతో అలంకరించి నట్లు తెలిపారు. ప్రచార రథం ద్వారా ఇతరత్ర ప్రాంతాల లో విస్తృత మైన ప్రచారం చేసి ప్రజలకు తెలియచేయటం జరిగిందన్నారు. అంతే కాకుండా కర పత్రాలు, వాల్ పోస్టర్స్ ద్వారా ప్రచారం చేశామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల లోని కూడలి ప్రాంతాల్లో బ్యానర్స్ కూడ ఏర్పాటు చేసినట్టు ఈఓ వివరించారు. ఈ ఉత్సవాలు మూడవ తేదీ నుండి ప్రారంభమై 12 వ తేదీ నాటితో ముగిస్తాయన్నారు. ఈ ఉత్సవాల మొదటి రోజైన గురువారం కొత్తగూడెం శాసనసభ్యులు కూనాంనేని సాంబశివరావు దంపతులు కలశ స్థాపన చేస్తారని తెలిపారు. విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం అఖండ దీపారాధన, దీక్షధారణ లతో ఉత్సవాలు ప్రారంభం కానునట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి రోజు అమ్మవారికి శ్రీచక్రాచన, సూర్యనమస్కారాలు, వేదపారాయణం, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష కుంకుమార్చన, రుద్రాహోమం, చండి హోమం, సప్తశతి పారాయణం, అనుష్టానములు నిర్వహించ నున్నట్లు రజని తెలిపారు. అంతే కాకుండ అమ్మవారికి రోజుకో అలంకరణ తో అలంకరించ నున్నట్లు వివరించారు. ఈ ఉత్సవాల లో అధిక సంఖ్య లో భక్తులు పాల్గొని, అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి, అమ్మ వారి కృపకు పాత్రులవ్వాలని ఈఓ రజని కుమారి కోరారు. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు సాంస్కృతికి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ విలేఖరుల సమావేశం లో ఆలయ సీనియర్ అసిస్టెంట్ నరసింహరావు, జూనియర్ అసిస్టెంట్లు నర్సింహులు, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

జీవాల పెంపు రైతులకు అదనపు ఆదాయం

పశు విద్యాధికారి రామకృష్ణ

ములకలపల్లి అక్టోబర్ 2 నవభూమి: ములకలపల్లి మండల పరిధిలోని కంపగూడెం గ్రామంలో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా రైతుల సమావేశంలో మండలం పశు వైద్య అధికారి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ.పాడి గేదెలు ఆవులు మేకలు కోళ్ల పెంపకం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని అన్నారు. మహిళ రైతులు వ్యవసాయంతో పాటు పాడి గేదలు మేకలు కోళ్ల కోళ్లు వంటి జీవాలను పెంచడం ద్వారా పౌష్టికాహారం పొందడంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందవచ్చు అని సూచించారు. ఆసక్తి ఉన్నవారు ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించడంతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలను సైతం పొందవచ్చు అన్నారు. పాడి గేదలు కోళ్లకు పశువులకు క్రమం తప్పకుండా వ్యాక్సినేషన్ చేయించడంతోపాటు పశువైద్య శాఖ గర్భధారణ ఇంజక్షన్లను వేయించడం ద్వారా మేలు జాతి సంతతిని వృద్ధి చేయొచ్చు అని సూచించారు. ప్రభుత్వం జీవాలకు అందజేసే ఉచిత వ్యాక్సినేషన్లను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో సంస్థ సిబ్బంది సాగర్, సుజాత మరియు గ్రామ మహిళా రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్య స్కూల్‌ను వర్చువల్ ప్రారంభించిన పీఎం మోడీ

కారేపల్లి, నవభూమి, అక్టోబర్2: మండల పరిధిలోని రేలకాయలపల్లి నూతనంగా నిర్మించిన ఏకలవ్య మోడల్ స్కూల్ భవనాల ను ప్రధాని మోడీ వర్చువల్ గా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కారేపల్లి మండలానికి ఏకలవ్య రావటం గర్వకారణమన్నారు. విద్య తరగని అ స్తి అని అన్నారు. ఈ ప్రాంత రైతులు తమ పిల్ల భవిష్యత్తుకు భూములిచ్చి బాటలు వేశారని కొనియాడారు. పాఠశాల నిర్మాణంలో రేలకాయలపల్లి, చీమలపాడు సర్పంచ్లు భూక్యా రమణ, మాలోత్ కిషోర్లు కృషి మరవలేనిదన్నారు. ఈ ప్రాంతంలో ఆసుపత్రి లేక గిరిజనులు అవస్థలు పడుతున్నారని, తిమ్మరావుపేట ను %శీ%డి చీమలపాడు మీదిగా లలితాపురం వరకు డబల్ రోడ్డు వేయటానికి, బస్ సౌకర్యం కల్పించటానికి మం త్రులను కలువనున్నట్లు తెలిపారు. ఏకలవ్యలో ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూ 480 మంది గిరిజన విద్యార్థులకు 6వతరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతో పాటు క్రీడలు, సంస్కృతి, సంప్రదాయాల , వృత్తి నైపుణ్యాలు బోధించటం జరుగుతుందన్నారు. రూ.35 కోట్లతో నూతనంగా నిర్మించిన సకలసౌకరా ్యలతో నిర్మించిన భవనంలో దసరా సెలవులు అనంతరం ఏకలవ్య తరగతులు ప్రారంభించటం జరుగుతుం దన్నారు. కారేపల్లి మండల జనాభా దృష్ట్యా చీమలపాడు ప్రాంతంలో పీహెచ్సీ అవశ్యకత ఉందని దీనిపై ని వేదికను ప్రభుత్వానికి ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యాలయానికి భూములిచ్చిన 10 మంది రైతులను, ఇద్దరు సర్పంచ్లను వైరా ఎమ్మెల్యే, ఐటీడీఏ పీవో లు శాలువలతో సన్మానించారు.కార్యక్రమంలో తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో రమేష్, సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, మాజీ ఎంపీ పీ మాలోత్ శకుంతల, కాంగ్రెస్ నాయకులు తలారి చంద్రప్రకాశ్న పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరా వు, మేదరి వీరప్రతాఫ్ (టోనీ), మల్లెల నాగేశ్వరరావు, అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, దారావత్ వినోద్, గుగులోత్ భీముడు, వాంకుడోత్ గోపాల్, యాకూబ్లీ, మేదరి రాజా, నూనానత్ సాయి, బానోత్ స క్రాం తదితరులు పాల్గొన్నారు

Ceremony of
SIDENTIAL SCHOO

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కారేపల్లి , నవభూమి ,అక్టోబర్ 2 :జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని కారేపల్లిలో బుధవారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. కారేపల్లి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు ఇతర చోట్ల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మండల కేంద్రమైన కారేపల్లి బస్టాండ్ సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహం, పంచాయతీ కార్యాలయం వద్ద వర్తక సంఘం భవనంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువులు మాట్లాడుతూ గాంధీ ఆశయాల దిశగా ప్రతి ఒక్కరు నిలవాలని అన్నారు.

ఇల్లెందు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

ఇల్లెందు టౌన్ా అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇద్దరు పారిశుద్ధ్య కార్మికులకు ఐదు లక్షల హెల్త్ బీమా కార్డులను అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య. భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు పట్టణం: ఈరోజు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఇల్లెందు మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జరిగిన గాంధీ జయంతి వేడుకలు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇద్దరు మున్సిపల్ కార్మికులు ఉప్పరి కృష్ణ, నాగరాజు కు ఐదు లక్షల హెల్త్ బీమా కార్డులను అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు. ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకు షావలి, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి బంకు శీను, మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి సయ్యద్ ఆజాం, పత్తి స్వప్న, అంకెపాక నవీన్ కుమార్, లాయర్ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇల్లందు మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ 155వ జన్మదిన వేడుకలు

ఇల్లెందు టౌన్ా అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన జయంతిని పురస్కరించుకొని బుధవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక 18 వార్డులో గల గాంధీచౌక్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి, లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ యొక్క కార్యక్రమాని ఆర్యవైశ్య మహాసభ సభ్యులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి కి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ అధ్యక్షులు అర్వపల్లి రాధాకృష్ణ, పుల్లూరు సతీష్ కుమార్ మాట్లాడుతూ అహింసా, సత్యాగ్రహాలే ఆయుధాలుగా అఖండ భారతావనికి స్వేచ్ఛ, స్వతంత్రాలు ప్రసాదించిన మహనీయుడు మన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రాష్ట్రం అవతరణ కొరకు తన ప్రాణాలను సైతం ప్రాణంగా పెట్టి పోరాడినటువంటి మహనీయుడు పొట్టి శ్రీరాములు అని అటువంటి మహనీయుడు పేరుతో గత కొన్ని సంవత్సరాల నుండి కొనసాగుతున్నటువంటి తెలుగు విశ్వవిద్యాలయాల సంస్థ పేరును తొలగించి నేడు మరో కొత్త పేరును పెట్టాలని చూస్తున్నటువంటి ఇప్పుడు ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అటువంటి ఆలోచనను ఉపసంహరించుకొని తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరుని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, యువజన అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, నరేంద్రుల అను, జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్, యెలుగూరి మధుబాబు, సైఫా రాజశేఖర్, కండె రమేష్, వ్యామసాని జనార్దన్ రావు, రామిడి శంకర్, గందె సురేష్, భోనగిరి రమేష్, ఉపేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వాగులో పడి రైతు దుర్మరణం

టేకులపల్లి అక్టోబరు 2 నవభూమి ప్రతినిధి: వాగు దాటే క్రమంలో ఎడ్ల బండితో సహా కొట్టుకొని పోయి రైతు మృతి చెందిన విషాద సంఘటన బుధవారం టేకులపల్లి మండలములో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం, ముత్యాలంపాడు కొత్త తండా గ్రామానికి చెందిన ఆంగోతు గాంధీ (34)ఎడ్ల బండిని తీసుకుని చేనుకు వెళ్లాడు. పనులు ముగించుకొని తిరిగి కొత్త తండా గ్రామానికి బయలుదేరాడు. ఈ క్రమంలో ఎడ్ల బండి కొత్త తండా సమీపంలోని వాగును దాటే క్రమంలో బండి పల్టీ కొట్టింది. దాంతో బండిమీద ఉన్న గాంధీ బండితో సహా నీటిలో పడిపోయాడు. అక్కడే నీటిలో చిక్కుకొని అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. విషయం తెలిసి మృతుడి కుటుంబ సభ్యులతో సహా గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని బయటికి తీశారు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

ఇల్లెందు టౌన్ అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: స్థానిక ఇల్లెందు సబ్ జైల్ నందు మహాత్మా గాంధీ జయంతి, ఖైదీల దినోత్సవం పురస్కరించుకొని ఇల్లందు సబ్ జైల్ కు ముఖ్య అతిథిగా హాజరైన ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి కి సబ్ జైల్ సూపరెండెంట్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికినారు. అనంతరం వారు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు. సభను ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ముఖ్య సిద్ధాంతం అహింస అని హింస చేయకూడదని ఉద్దేశంతోనే మహాత్మా గాంధీ జయంతి రోజే ఖైదీల దినోత్సవంగా జరుపుకుంటున్నామని, నేర ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖైదీలు సత్ప్రవర్తనతో ఉండి, పుస్తక పఠనం కోసం జైలు లైబ్రరీ ఉపయోగించుకోవాలని, మీలో మార్పు మీ ద్వారానే రావాలని ఒకరు చెప్పుతే వచ్చేది కాదని ఈ సందర్భంగా వారు తెలిపినారు. జైలు జీవితానికి బయట జీవితానికి చాలా తేడా ఉంటుందని, మనకు ఏదైతే హాని జరుగుతుందో అది ఇతరులకు చేయకుండా ఉండడమే అహింస అని హింస వైపు వెళ్లకుండా మనసును మార్చుకోవాలని, తెలిసో తెలియక చేసిన తప్పులకు జైలు జీవితాన్ని పాఠంగా చేసుకొని జైలు నుంచి బయటకు వచ్చిన ఖైదీలు సత్ప్రవర్తన ఉండి ముందు తప్పులు చేయకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపినారు. అనంతరం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖైదీల కోసం ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో గెలుపొందిన ఖైదీలకు బహుమతులు తో పాటు పండ్లు ఫలాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్, ఇల్లందు జైల్ సూపరెండెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ సిహెచ్. భుజరంగరాజు, సబ్ జైల్ సిబ్బంది శ్రీనివాస్, సాంబ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పుట్టినరోజు వేడుకలు

కొత్తగూడెం అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక ఓల్డ్ డిపో నయీమ్ ఖురేషి కార్యాలయంలో ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా కి పలువురు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లేపల్లి కాశీవిశ్వనాథం,ఏ డబ్ల్యూ ఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఎండీ అన్వార్, శ్రీనివాస రెడ్డి, మోడెం మోహన్ రావు, యకూబ్ సఫయ్ బస్తీ, బాబుజని ఖాన్, ఎండీ జమాల్, ఎండీ ఖమర్,ఎండీ అక్బర్ సద్ ఫయాజ్యుద్దీన్, ఏమండి ఉదయ్, అభిద్ హుస్సేన్, అడ్వకేట్ రజాక్, ఇర్ఫాన్, జహీర్, ఎండీ హమీద్, ఎండీ ఫరీద్, ఎండీ మొయిన్, ఎండీ అక్బర్ వాచ్ పాషా, మంచికంటి వెంకయ్య తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

జాతిపిత మహాత్మా గాంధీ జీవితమే

మనకు మార్గదర్శకం

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: మహాత్మా గాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకుని అశ్వాపురం గ్రామం లోని ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ అతి సామాన్య కుటుంబంలో జన్మించి ప్రపంచంలోని అత్యున్నతమైన విశ్వవిద్యాలయం నుండి లా డిగ్రీ పూర్తి చేశారని, భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో తెల్లవారిపై శాంతి, అహింసా మార్గాల ద్వారా భారతదేశానికి స్వాతంత్రం సాధించడంలో కీలక భూమిక పోషించారని అన్నారు. గాంధీజీ జీవన విధానం, అవలంబించిన నీతి నిజాయితీ మరియు ఆయన జీవితమే భారతీయులకు మార్గదర్శకమని కలెక్టర్ కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో ఉన్న సౌకర్యాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలోని రైతులందరూ ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగు చేయాలని తేనెటీగల పెంపకం చేపట్టాలని దాని ద్వారా అధిక ఆదాయం రైతులకు చేకూరుతుందని తెలిపారు. పుట్టగొడుగుల పెంపకం ద్వారా మంచి లాభాలను సాధించవచ్చు అన్నారు. పశువుల కొట్టాలు నిర్మించుకొని వాటి నిర్వహణ ఖర్చులు ఉపాధి హామీ పథకం ద్వారా ఆరు నెలల్లో పొందవచ్చు అని తెలిపారు. రైతులు పొలాల్లో నీటి కుంటలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని రక్షించుకుంటే పొలాల్లోని బోర్లు ఎప్పటికీ ఎండిపోవున్నారు. ఆ నీటి కుంటల్లో చేపల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని సూచించారు.అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక వృద్ధాశ్రమంలోని వృద్ధులను కలెక్టర్ సన్మానించారు. ఈ

కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, డి ఎల్ పి ఓ సుధీర్, ఆయుర్వేద ఆసుపత్రి డాక్టర్ అరుణ, తాసిల్దార్ స్వర్ణ, అటవీ శాఖ అధికారి సిద్దబోయిన రమేష్, ఎండిఓ గంట వరప్రసాద్, ఎంపీ ఓ ముత్యాల రావు , పంచాయతీ కార్యదర్శులు దాసరి మల్లేశం, మధు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని చాటి చెప్పిన మహనీయుడు

జాతిపిత మహాత్మాగాంధీ

అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

కొత్తగూడెం అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి: గాంధీ జయంతి సందర్భంగా బుధవారం ఐ డి ఓ సి లో గాంధీ 155 వ జయంతి వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ మహాత్మాడు ఏది చెప్పారో అది ఆచరించారని తెలిపారు. అహింసా సిద్ధాంతాన్ని నమ్మి ప్రపంచ దేశాల మద్దతు పొందారని తెలిపారు. అహింసతోనే ఏదైనా సాదించవచ్చుని నమ్మి భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహనీయుడు గాంధీ అని కొనియాడారు. దేశానికి పట్టుకొమ్ములు గ్రామాలని చెప్పారని తెలిపారు. గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధిస్తుందని చెప్పారన్నరు. అంటూరాని తనం నిర్మూలనకు ఎంతో కృషిచేశారన్నారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాంధీ కలలు కన్న ఆశయాలు కోసంకృషి చేస్తున్నాయని తెలిపారు. స్వచ్ఛాభారత్ పథకాన్ని మిషన్ కొనసాగిస్తున్నారని తెలిపారు. విదేశాల్లో చదువు ముగిచుకుని భారత దేశానికి తిరిగి వచ్చిన తరువాత గాంధీ మహాత్ముడు దేశం మొత్తం పర్యటించి, దేశంలోని ప్రజలు ఎలాంటి జీవితాన్ని అనుభవిస్తున్నారు. గ్రామాలు ఎలా ఉన్నాయి, వారి జీవిన విధానం ఎలా ఉందని ఆనాడే సునిశితంగా పరిశీలన చేశారని తెలిపారు. అపరిశుభ్రత వలన గ్రామీణ ప్రజలు ఆనారోగ్యం భారిన పడుతున్న విషయాన్ని గమనించారు. ఆయన ఆశయాలు నేడు ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. వాటిని కింద స్థాయి ప్రజలకు అందేవిధంగా పనిచేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లాలోని ఇతర అధికార యంత్రాంగానికి రోల్ మోడల్గా ఉండే విధంగా కలెక్టరేట్ ఉద్యోగులు మహాత్ముని జీవితంలో చూపిన విధంగా చిత్త శుద్దితో, మనుసు పెట్టి పనిచేయాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ రమాదేవి జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.